## గిరిజనుల ఆందోళన బాట

- ఏళ్లుగా పోడు భూములు సాగుచేసుకుంటున్నా పట్టాలివ్వడం లేదంటున్న గిరిజనులు
- మండలంలో ఒక్కరికి మాత్రమే పట్టా మంజూరు
- మళ్లీ రీసర్వే చేసి న్యాయం చేయాలని డిమాండ్


కోరుట్ల ఆర్డీవో కార్యాలయం వద్ద అధికారికి వినతిపత్రం అందజేస్తున్న మండల గిరిజనులు (ఫైల్)

**కథలాపూర్:** అటవీభూములను చదునుచేసి ఏళ్లుగా సాగుచేసుకుంటున్న వారికి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పోడు భూములు సాగుచేసుకునే వారు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం అప్పట్లో ప్రకటించడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకొని నెలల తరబడి ఎదురుచూసినా తమకు పట్టాలివ్వలేదని మండలంలోని గిరిజనులు వాపోతున్నారు. వందలాది మంది దరఖాస్తు చేసుకుంటే మండలంలో ఒక్కరికే పట్టా మంజూరు చేయడంతో ఆందోళనబాట పట్టారు. అధికారులు మరోసారి సర్వేచేసి అర్హులైనవారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**మండలంలో 721 మంది దరఖాస్తులు**

మండలంలో 19 గ్రామాలుండగా అనుబంధంగా 9 గిరిజన తండాలున్నాయి. పోడు భూములు సాగుచేసుకుంటున్నవారు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించి గ్రామసభలు నిర్వహించారు. దీంతో మండలంలో 721 మంది గిరిజనులు 859 ఎకరాల్లో పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల ఆధారంగా అధికారుల బృందం క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించి నివేదికలు రూపొందించారు. మండల, డివిజనల్, జిల్లాస్థాయి అధికారులకు నివేదికలు అందజేశారు. గతనెల 30న పోడుభూముల పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. లబ్ధిదారుల జాబితాలో మండలంలో ఒక్కరి పేరు మాత్రమే ఉండటంతో మిగతా దరఖాస్తుదారులు అవాక్కయ్యారు.

**గిరిజనుల ఆందోళన**

మండలంలో 9 గిరిజన తండాల్లో 721 మంది గిరిజనులు 859 ఎకరాల్లో పోడు భూములు సాగుచేసుకుంటున్నట్లు దరఖాస్తులు అందించారు. ఇందులో ఒక్కరికే 1.13 ఎకరాల భూమి పట్టా అందించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజనులు తీవ్ర నిరాశకు గురై ఆందోళన బాటపట్టారు. మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు. కోరుట్ల ఆర్డీవో కార్యాలయం, కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు వినతిపత్రం అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు. సర్వే అధికారుల తప్పిదంతో తమకు అన్యాయం జరిగిందని, రీసర్వే చేసి పోడు భూములు సాగుచేసుకుంటున్న వారికి పట్టాలివ్వాలనే డిమాండ్‌తో ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

### ఏళ్లుగా సాగుచేస్తున్నా



నాకు సొంతంగా సాగు భూమిలేదు. మా నివాసాలకు సమీపంలోని నా లుగున్నర ఎకరాల అ టవీభూమిని ఏళ్లుగా సా గు చేసుకుంటూ జీ విస్తున్న. పోడు భూములకు పట్టాలిస్తారని తె లియడంతో దరఖాస్తు చేసుకుంటే జాబితాలో పేరు లేదు. సాగు చేసుకుంటున్న భూమికి ప ట్టాలు ఇవ్వాలి.

– భూక్య తిరుపతి నాయక్, రాజారాం తండా

### మరోసారి సర్వేచేయాలి



మూడెకరాల్లో అటవీభూములను చదును చేశా. ఎంతో శ్రమించి పంటలు పండిస్తున్నాం. ఎప్పటికైనా పోడు భూములకు పట్టాలు ఇస్తారనే ఆశలో ఉన్నాం. పట్టాలిచ్చేటప్పుడు మా పేరు అందులో లేకపోవడంతో నిరాశకు గురయ్యాం. ప్రభుత్వం, జిల్లా అధికారులు చొరవ చూపి మరోసారి సర్వేచేసి న్యాయం చేయాలి.

– ధరావత్ రాందాస్, కలిగోట తండా

### అర్హులకు పట్టాలు ఇచ్చాం



గ్రామస్థాయిలో అధికారుల బృందం సర్వేచేశారు. మండల, డివిజనల్‌స్థాయిలో విచారణ చేపట్టారు. డివిజనల్ స్థాయి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా పోడుభూముల కోసం జిల్లా కమిటీ అధికారుల బృందం నివేదికను పరిశీలించారు. నివేదికల ఆధారంగా నిబంధనల మేరకు అర్హులకు పట్టాలు ఇచ్చాం.

– వెంకటేశ్వర్‌రావు, జిల్లా అటవీశాఖ అధికారి

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**మల్లాపూర్ :** భవన నిర్మాణ కార్మికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికశాఖ ద్వారా ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 41మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పంచాయతీ ఈవో భూమేశ్వర్, స్థానిక నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం, మీసేవ నిర్వాహకుడు సాంబారి శంకర్, వార్డుసభ్యులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల నిరవధిక సమ్మె


సమ్మె చేస్తున్న పంచాయతీ సిబ్బంది

**రాయికల్:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రాయికల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జీపీ కార్మికులు, కారోబార్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సంఘం నాయకులు బత్తుల రాజేందర్, ప్రశాంత్, వెంకటాద్రి, దొంతు రాజేందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

**వెల్గటూర్ :** తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసీ పిలుపు మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండల పంచాయితీ కార్మికులు సమ్మె చేపట్టారు. ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు.

**మెట్‌పల్లి:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ మాట్లాడుతూ సిబ్బందికి రెగ్యులరైజ్ చేయడంతో పాటు వేతనాలను పెంచాలన్నారు. డిమాండ్లను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జోగ దీక్షిత్, గణపతి, లింబాద్రి తదితరులున్నారు.

**సారంగాపూర్:** సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో పంచాయతీల్లోని జీపీ సిబ్బంది విధులు బహిష్కరించి (కార్మికులు) నిరవధిక సమ్మెకు దిగారు. గ్రామ పంచాయతీల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందికి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, జీవో 51 సవరించాలన్నారు.

### ‘అల్ఫోర్స్’లో బోనాల పండుగ



**జగిత్యాల:** బోనాల పండగకు ప్రత్యేకత ఉందని, భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకుంటామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కృష్ణనగర్, శివవీధిలో గల అల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆషాఢమాసంలో ఉత్సవాలు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

**మెట్‌పల్లి/మల్లాపూర్/కథలాపూర్:** జగిత్యాల, కోరుట్ల, .ధర్మపురి నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో, కథలాపూర్ మండలంలోని సిరికొండలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

### సంక్షిప్త వార్తలు

**✦ గ్రామదేవతలకు పూజలు**

**కథలాపూర్:** మండలంలోని భూషణరావుపేట, కథలాపూర్ గ్రామాల్లో గురువారం కులసంఘాల వారీగా గ్రామదేవతలకు పూజలు చేశారు. సాయంత్రం సామూహికంగా వనభోజనాల కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచులు కూన సులోచన, కంటె నీరజ, ఎంపీటీసీలు కొండ ఆంజనేయులు, గనికంటి లత, కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**✦ డంపింగ్‌యార్డు పనులు పూర్తి చేయాలి**

**రాయికల్:** పట్టణంలో డంపింగ్‌యార్డు పనులను త్వరగా పూర్తిచేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత పేర్కొన్నారు. గురువారం డంపింగ్‌యార్డు పనులను ఆమె పరిశీలించారు. ఆమెవెంట పట్టణాధ్యక్షుడు ధర్మపురి, నాయకులు నరేశ్, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

**✦ హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**రాయికల్:** హరితహారంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో హరితహారంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంటింటా మొక్కలు పంపిణీ చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ లోన్లు స్వచ్ఛసర్వేక్షణ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**✦ ఇంటింటా మొక్కల పంపిణీ**

**ధర్మపురి :** హరితహారంలో భాగంగా గురువారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ ఆధ్వర్యంలో కమిషనర్ రమేశ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ర్యాలీ తీసి మొక్కలు పంపిణీ చేశారు. డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజేశ్, కౌన్సిలర్లు, వీవోలు తదితరులున్నారు.

### వీవోఏలకు శిక్షణ

**కథలాపూర్:** సెర్ప్ కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలని అడిషనల్ డీఆర్డీవో సుధీర్ పేర్కొన్నారు. మేడిపెల్లి మండలకేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో వీవోఏలకు ఒకరోజు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళలు తీసుకునే రుణాలు, రికవరీ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. డీఎంజీ దేవయ్య, ఏపీఎం గట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**సారంగాపూర్:** బీర్‌పూర్ మండలం కండ్లపల్లిలోని బస్టాండ్ ప్రాంతంలో లోవోల్టేజీ సమస్య తీర్చడానికి గురువారం విద్యుత్‌శాఖ అధికారులు 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో ఏడీఈ హరీశ్, సర్పంచ్ పర్వతం రమేశ్, ఏఈ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, తదితరులున్నారు.

### సన్మానం

**రాయికల్:** ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వెటర్నరీ ఆస్పత్రిలో మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, డీసీ బత్తిని భూమయ్య, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, సభ్యులు కడకుంట్ల నరేశ్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, గుమ్మడి సంతోష్ పాల్గొన్నారు.

### ప్రమాద బీమా చెక్కు అందజేత



**ఇబ్రహీంపట్నం :** మండలంలోని ఫకీర్ కొండాపూర్‌లో బీఆర్‌ఎస్ కార్యకర్త అందె గణేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. గణేశ్ పార్టీలో సభ్యత్వం తీసుకోగా ప్రమాద బీమా రూ.2లక్షలు మంజూరయ్యాయి. గురువారం బీఆర్‌ఎస్ యువ నాయకుడు డాక్టర్ సంజయ్ మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల బీమాచెక్కు అందచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సయ్య, నాయకులు గుంటి దేవయ్య, జేడి సుమన్, జగన్‌రావు, మహేశ్ పాల్గొన్నారు.

### రేబిస్ నిరోధక టీకాలు

**కోరుట్ల, కోరుట్ల రూరల్ :** పట్టణ శివారులోని పీవీ నర్సింహారావు పశువైద్య కళాశాలలో గురువారం ప్రపంచ జూనోసెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవరావు మాట్లాడారు. అనంతరం ఇండియన్ ఇమ్యూలో లా జికల్ వారి సహకారంతో పెంపుడు జంతువులకు రేబిస్ నిరోధక టీకాలు వేశారు. వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్, వెటర్నరీ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్, సెమినార్ నిర్వహించారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెటర్నరీ కళాశాల ప్రొఫెసర్ల బృందాన్ని ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్, కార్యదర్శి మహేందర్, కోశాధికారి కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, కళాశాల వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్‌హెడ్ నాగరాజ్, ప్రొఫెసర్లు సుజాత సింగ్, జగన్మోహన్ రెడ్డి, కృష్ణ, సురేశ్, రాజువర్ధన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికి బోనాలు


బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

**రాయికల్:** పట్టణంలోని వడ్డెర సంఘానికి చెందిన మహిళలు గురువారం పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించి డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా పోతురా జుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంఘ నాయకులు అశోక్, నర్సయ్య, వెంకటేశ్, శంకర్, నవీన్, మల్లేశ్, రాజు, గంగాధర్, పోచయ్య, గంగారాం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**గొల్లపల్లి:** నియోజకవర్గంలోని పలు మండలాలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో సీఆర్ఆర్ గ్రాంట్ కింద రూ.4.20 లక్షలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. బుగ్గారం మండలం వెల్గొండ నుంచి కమలాపూర్ వరకు పార్మేషన్ రోడ్డు నిర్మాణానికి రూ.45 లక్షలు, ధర్మపురి మండలం దోనూర్ నుంచి బోదరి నక్కల చెరువు గూడెం వరకు రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి రూ.35 లక్షలు, రాజారం నుంచి చిన్న నక్కలపేట వరకు రోడ్డు నిర్మాణానికి రూ.55 లక్షలు, నేరెల్లలో ఎల్లమ్మ టెంపుల్ నుంచి చాకలి ఐలమ్మ ఇప్ప ఒర్రె వరకు రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, నేరెల్లలో కోతుల వాగు కల్వర్టు నిర్మాణానికి రూ.25 లక్షలు, మండలంలోని శ్రీరాముపల్లి నుంచి బీబీ రాజ్‌పల్లి వరకు పార్మేషన్ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, పెగడపల్లి మండలం బతికపెల్లిలో మెయిన్ రోడ్డు నుంచి హన్‌మాన్ ఆలయం వరకు సీసీరోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు, బతికపెల్లిలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.35 లక్షలు, వెల్గటూర్ మండలం పాతగూడూర్ నుంచి పడకల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.65 లక్షలు నిధులు మంజూరయ్యాయి. దీంతో ఆయాగ్రామాల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు


విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


కేక్ కట్‌చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మైతాపూర్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

**జగిత్యాలరూరల్:** మండంలోని అంతర్గాంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జెడ్పీ పాఠశాలలో నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, విద్యార్థులకు పండ్లపంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ, రైతుబంధు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, స్వామిరెడ్డి, శేఖర్ రెడ్డి, కిష్టయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

**సారంగాపూర్: బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లో**

**సారంగాపూర్:** బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. దుబ్బరాజన్న ఆలయం, బీర్‌పూర్ శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయం, సారంగాపూర్ శ్రీ సీతారామాలయ సముదాయంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**రాయికల్:** ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో నిర్వహించారు. మైతాపూర్‌లో అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా యువకులు రక్తదానం చేశారు. రాయికల్ పట్టణ, మండల బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, ఏఎంసీ చైర్మన్ మారంపల్లి రాణి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రామాజీపేట సర్పంచ్ బెజ్జంకి రమాదేవి, అల్లీపూర్ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, కో–ఆప్షన్ మెంబర్ మొహీద్, సింగిల్ విండో చైర్మన్ ఏ నుగు మల్లారెడ్డి, సర్పంచ్ అజారొద్దీన్ పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్‌కు నివాళి


జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

**ధర్మపురి :** పట్టణంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, నాయకులు మల్లేశ్, అప్పం తిరుపతి, పోచయ్య, నరేశ్ తదితరులున్నారు.

**మల్యాల :** మల్యాల అడ్డ రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు నలువాల సంజీవ్, తోడేటి బాబు, ముప్పారపు రవీందర్, మల్యాల సతీశ్ పాల్గొన్నారు.

**కోరుట్ల :** బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, కౌన్సిలర్లు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ పద్మ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు బలిజ రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరంచంద్, తదితరులు

**మెట్‌పల్లి:** పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం యూత్ డిక్లరేషన్ పోస్టర్లను ఆ పార్టీ నాయకులు కొమొరెడ్డి కరంచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఖరితో రైతులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్ బాబు, సామ్రాట్, పెంట ప్రణయ్, అజీముద్దీన్, చంద్రశేఖర్, కడకుంట్ల గంగాధర్, రజాక్, కోటగిరి సిద్ధార్థ తదితరులున్నారు.

**✦ పరామర్శ**

**ఇబ్రహీంపట్నం :** మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైండ్ల శ్రీకాంత్ తండ్రి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబాన్ని టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు దీపక్‌రాజ్, నల్లూరి సాగర్, తదితరులున్నారు.

### క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల అగ్రికల్చర్ :** విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుందర్ తెలిపారు. గొల్లపల్లి, లక్ష్మీపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్, రఘురాముల కోట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

**సారంగాపూర్ మండలంలో..**

**సారంగాపూర్:** మండలంలోని సారంగాపూర్, రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ తెలిపారు. మూడు సబ్‌స్టేషన్లకు వచ్చే ప్రధాన లైన్లలో చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో మండలంలోని 18 గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

### అర్హులకు ‘దళితబంధు’ అందించాలి

**పెగడపల్లి:** అర్హులైన దళితబంధు అందించాలని నియోజకవర్గం బీఎస్పీ ఇన్‌చార్జి నక్క విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి జిల్లాలో రెండో విడుతలో అందించనున్న యూనిట్లకు అర్హులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. నాయకులు శ్రీనివాస్, గంగాధర్, రాజు, మల్లేశం, శంకర్, తిరుపతి, పురుషోత్తం, దిలీప్ పాల్గొన్నారు.

### నిధుల మంజూరుపై హర్షం


సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

**పెగడపల్లి :** మండలంలోని బతికపల్లిలో సీసీరోడ్ల నిర్మాణం కోసం నిధుల మంజూరు కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సీసీరోడ్ల నిర్మాణానికి మంత్రి ఈశ్వర్ రూ.75 లక్షల మంజూరు చేయడంపై సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. నాయకులు తిరుపతి, షకీల్, మనోహర్, లచ్చగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిషన్‌గౌడ్, రాజయ్య, మల్లేశం, రవి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### సకాలంలో రుణాలు చెల్లించాలి

**కథలాపూర్:** మహిళలు రుణాలు సకాలంలో చెల్లించేలా వీవోఏలు ప్రోత్సహించాలని సెర్ప్ డీపీఎం మల్లేశం పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని స్వశక్తి భవన్‌లో అన్ని గ్రామాల వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిలో కిచెన్‌గార్డెన్ ఉండేలా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఇంకుడుగుంతలు నిర్మించుకుంటే రుణాలు ఇవ్వాలన్నారు. మహిళాసంఘాల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఏపీఎం నరహరి, సీసీలు విజయనిర్మల, తిరుపతి, అంజయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ

**సారంగాపూర్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుబ్బరాజన్న ఆలయ ఈవోగా వద్లూరి అనూష బాధ్యతలు స్వీకరించారు. ఎనిమిది నెలల పాటు ఆమె దీర్ఘకాలిక సెలవులో ఉండగా ఇన్‌చార్జి ఈవోగా కాంతారెడ్డి ఉన్నారు. గురువారం అనూష ఈవోగా బాధ్యతలను స్వీకరంచారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, కోటిలింగాల ఆలయ ఈవో కొన్న కాంతారెడ్డి, గోపాల్‌కిషన్, లింగారెడ్డి, ఆలయ సిబ్బంది రవి, రజినికాంత్, అర్చకుడు కైలాసం పాల్గొన్నారు.

### ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**వెల్గటూర్:** విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తహసీల్దార్ ఉదయ్ కుమార్ అన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ట్యాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన ముగ్గురికి బహుమతులు అందజేశారు. ప్రోత్సాహక బహుమతి అందించారు. సర్పంచ్ మారం జలందర్ రెడ్డి, తహసీల్దార్ ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. . .

### సమ్మె నోటీస్ అందజేత

**రాయికల్:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 14 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని మధ్యాహ్న భోజన కార్మికులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎమ్మార్పీకి వినతిపత్రం అందజేశారు. జీవో నంబర్ 8 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు రాధ, లక్ష్మీ, రాజవ్వ, శారద, రమ, శంకరమ్మ, సత్యశ్రీ పాల్గొన్నారు.